ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.06.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆధ్యాత్మిక వేత్త శ్రీ నారాయణ గురు, మహాత్మాగాంధీల మధ్య జరిగిన చారిత్రాత్మక సంభాషణల శతాబ్ది ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు.

2. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధు కింద ఇప్పటి వరకు ఇరాన్ నుంచి 2 వేల 295 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు.

3. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో సంసిద్ధత, అత్యవసర సేకరణ యంత్రాంగం కింద 13 ఒప్పందాలను - రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదించింది.

4. దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఈరోజు నుండి భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM - CENTENARY CELEBRATION**

ఆధ్యాత్మిక వేత్త శ్రీ నారాయణ గురు, మహాత్మాగాంధీల మధ్య జరిగిన చారిత్రాత్మక సంభాషణల శతాబ్ది ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... వంద సంవత్సరాల క్రితం జరిగిన సమావేశం నేటికీ సామాజిక సామరస్యం, వికసిత్ భారత్ అనే సమిష్టి లక్ష్యానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా , నారాయణ గురు , మహాత్మా గాంధీ ల ముందు తాను శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. శ్రీ నారాయణ గురు, మహాత్మాగాంధీల మధ్య వర్కలా

లోని శివగిరిలో 1925 మార్చి 12న చారిత్రాత్మక సమావేశం జరిగింది. వైకోం సత్యాగ్రహం, అహింసా, అంటరితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతిపై వారు చర్చల్లో దృష్టి సారించారు. కుల వ్యవస్థ, అంటరానితనం కారణంగా సమాజంలో నెలకొన్న అసమానతల గురించి ఇరువురు నాయకులు సుదీర్ఘంగా సంభాషించారు. అట్టడుగు కులాల అభ్యున్నతికి విద్యా, ఆర్థిక వనరులు అవసరమని నారాయణ గురు చెప్పారు. ఈ ఇరువురు నాయకులు ప్రోత్సహించిన సామాజిక న్యాయం, ఐక్యత, ఆధ్యాత్మిక సామరస్యం, ఉమ్మడి దృక్పథానికి – ఈ శతాబ్ది ఉత్సవాల్లో నివాళులర్పిస్తున్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్, పార్లమెంట్ సభ్యులు ఆదూర్ ప్రకాష్, శివగిరి మఠానికి చెందిన సాధువులు, ఆధ్యాత్మిక వేత్తలు, మేధావులు, ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

NSD

**REV 2: OPERATION SINDHU**

పశ్చిమాసియాలోని యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో 292 మంది భారతీయ పౌరులు ఈరోజు ఉదయం ప్రత్యేక విమానంలో ఇరాన్ లోని మషద్ నుంచి ఢిల్లీకి చేరుకున్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధు కింద ఇప్పటి వరకు ఇరాన్ నుంచి 2 వేల 295 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇదిలా ఉండగా, అవసరమైన సమయంలో దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా సహాయం అందించడానికి తామెప్పుడు సిద్దంగా ఉంటామని భారత వైమానిక దళం ప్రకటించింది. భారతీయ పౌరులను, స్నేహపూర్వక దేశాల పౌరులను తరలించడానికి ఐ.ఎ.ఎఫ్ – జోర్డాన్, ఇజిప్టు లనుంచి కార్యకలాపాలను ప్రారంభించింది. ఆపరేషన్ సింధు కింద ఈ దళం ఇజ్రాయెల్ నుండి 165 మంది భారతీయ పౌరులను తరలించింది. ఈ ఉదయం ఢిల్లీకి చేరుకున్న వారికి సమాచార, ప్రసార పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ వారికి స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ లోని అమ్మాన్ నుండి 161 మంది భారతీయులతో కూడిన మరొక బృందం కూడా ఈ ఉదయం ఢిల్లీ చేరుకుంది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరెటా విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. ఈ

సందర్భంగా మాట్లాడుతూ... మార్గెరీటా – ఇరాన్, ఇజ్రాయెల్ లోని భారతీయ పౌరులతో ప్రభుత్వం నిరంతరం సంభాషిస్తునే ఉందని, రెండు దేశాల్లోని భారతీయ పౌరులకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

**BYTE: MARGHERITA**

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**DEFENCE - EMERGENCY PROCUREMENT**

ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో సంసిద్ధత, అత్యవసర సేకరణ యంత్రాంగం కింద 13 ఒప్పందాలను - రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదించింది. భారత సైన్యం కోసం మంజూరు చేసిన 2 వేల కోట్ల రూపాయల్లో 1 వెయ్యి 981 కోట్ల రూపాయల ఒప్పందాలను ఖరారు చేశారు. అత్యవసర రక్షణ సేకరణ పరికరాల్లో దేశీయంగా అభివృద్ధి చేసిన డ్రోన్ డిటెక్షన్ సిస్టమ్, తక్కువ బరువున్న రాడార్లు, తక్కువ దూరం లక్ష్యాలను చేధించే లాంచర్లు, క్షిపణులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు వంటివి ఉన్నాయి.

NSD

**NSA CHINA FM TALKS**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశమై , దక్షిణాసియా ప్రాంతంలో శాంతి , సుస్థిరతను కాపాడుకోవడానికి ఉగ్రవాదాన్ని తుదముట్టించవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో , భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలలో తాజా పరిణామాలను ఇరుపక్షాలు సమీక్షించాయని , ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం, ఇరు దేశాల ప్రజల మధ్య

సంబంధాలను పెంపొందించడం కూడా  ఒక అంశంగా  ఉందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

NSD

**IMD-WEATHER**

దేశంలోని వాయువ్య ప్రాంతంలో రేపటి నుండి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈరోజు మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిస్సా, చత్తీస్ గడ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, కర్ణాటకల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి. కాగా, గుజరాత్, కొంకణ్, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలు బంగాళాఖాతం, అండమాన్ తీర ప్రాంతాల్లో మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని వాతావరణ శాఖ సూచించింది.

NSD

## PM - MANN KI BAAT:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్  ప్రసంగం ఈనెల 29 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం  నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్ , కేంద్ర సమాచార, ప్రసార శాఖ  YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి  8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

## NSD

**TEST CRICKET- IND – ENG**

బ్రిటన్ లోని లీడ్స్ లో జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ క్రికెట్ ట్రోఫీ తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఇంగ్లాండ్ కు 371 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ జట్టు నిన్న రాత్రి 4వ రోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ కోల్పోకుండా 21 పరుగులు చేసింది. నిన్నటి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ జట్టు గెలవడానికి ఇంకా 350 పరుగులు అవసరం కాగా, మ్యాచ్ గెలవాలంటే భారత్ మొత్తం 10 వికెట్లు పడగొట్టవలసి ఉంది. కాగా, భారత్ తన రెండవ ఇన్నింగ్స్‌లో 364 పరుగులకు ఆలౌట్ అయింది.

NSD

**TRUMP - IRAN ISREAL CEASEFIRE**

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు సంపూర్ణ కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు , ఇది రాబోయే కొద్ది సమయంలో అమలవుతుందని అన్నారు. ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడి జరిగిన కొద్దిసేపటికే ఈ ప్రకటన చేశారు. కాల్పుల విరమణ దశలవారీగా అమలు అవుతుందని ఆయన ట్రూత్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభిస్తుందని , తరువాత ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను అమలు చే స్తుందని, దీనిని ప్రపంచం అభినందిస్తుందని ట్రంప్ అన్నారు.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

**RAJADURAI DP-I 24.06.2025**

**REV PM - CENTENARY CELEBRATION**

The centenary celebration of the historic conversation between two of India's greatest spiritual and moral leaders Sree Narayana Guru and

Mahatma Gandhi is underway in New Delhi.

**Addressing the centenary celebration, Prime Minister Narendra Modi said that even today, the meeting that took place a hundred years ago serves as a source of inspiration for social harmony and the collective goal of a Viksit Bharat. On this historic occasion, he said, he bows before Sree Narayana Guru and also pays tribute to Mahatma Gandhi.**
**//byte**
**https://x.com/ani/status/1937396331020001535?s=48&t=5mdVvs9b5Y2iyECGH6dAUw //**

Union Minister George Kurian, Member of Parliament Adoor Prakash and Seers of Sivagiri Mutt are attending the programme. The historic conversation took place at Sivagiri Mutt on 12th March 1925 during Mahatma Gandhi’s visit and centered around Vaikom Satyagraha, religious conversions, non-violence, abolition of untouchability, attainment of salvation, the uplift of the downtrodden among others. The celebration has brought together spiritual leaders and other members to reflect upon and commemorate the visionary dialogue that continues to shape India’s social and moral fabric. It stands as a powerful tribute to the shared vision of social justice, unity, and spiritual harmony championed by both Sree Narayana Guru and Mahatma Gandhi.

**<><>AKSHIT/PHONE/ANUPAM/1140**

**RAJADURAI DP-I 24.06.2025**

**REV 2:OPERATION SINDHU**

In response to heightened tensions in conflict affected areas in West Asia, Two thousand 295 Indian nationals have now been brought home from Iran under Operation Sindhu. Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said, 292 Indian nationals arrived in New Delhi from Iran's Mashhad on a special flight in the wee hours today.

The Indian Air Force has stated that it remains committed as a first responder to providing assistance both within the country and across the globe in times of need. The IAF has commenced missions from Jordan and Egypt to evacuate Indian nationals and citizens of friendly countries.

An Indian Air Force C-17 flight evacuated 165 Indian nationals from Israel under Operation Sindhu. The aircraft came from Amman to New Delhi this morning. The evacuees were received by Minister of State for Information, Broadcasting and Parliamentary Affairs Dr L Murugan upon their arrival in the national capital.

Another batch of 161 Indian nationals from Israel also reached New Delhi today. They arrived in the national capital this morning from Amman. At the airport, Minister of State for External Affairs Pabitra Margrherita received them.

Speaking to media, Mr Margrherita said, Government is in constant contact with Indian nationals in Iran and Israel and it remain committed to provide all assistance and support to Indian nationals in both countries.

**(BYTE: MARGHERITA)**

https://x.com/ANI/status/1937371725517160603

Sri Lankan Ambassador to Israel Nimal Bandara has stated that 17 Sri Lankans in Israel have registered to travel on a special flight operated by the Indian government. Accordingly, the Sri Lankans are scheduled to depart from the Jordan's Amman International Airport to New Delhi tomorrow.

**RAJADURAI DP-I 24.06.2025**

**DEFENCE - EMERGENCY PROCUREMENT**

In a significant move to strengthen the Indian Army's operational readiness in counter-terrorism operations, the Ministry of Defence has cleared thirteen contracts under the Emergency Procurement mechanism. These contracts, amounting to one thousand 981 crore rupees, have been finalised against an overall sanctioned outlay of two thousand crore rupees for the Indian Army. The equipment being procured includes - Integrated Drone Detection Systems, Low Level Lightweight Radars, Very Short Range Air Defence Systems launchers and missiles, Bullet Proof Jackets and Night Sights for Rifles. The Ministry said, the procurement aims to enhance situational awareness, lethality, mobility, and protection for troops deployed in counter-terrorism environments. It said, these procurements reflect the Ministry's commitment to equipping the Indian Army with modern, mission-critical, and completely indigenous systems to meet emerging security challenges.

<><>DIPENDRA/1046

**VISHNU MP-I 24.06.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast for increase in rainfall activity with isolated heavy to very heavy falls over northwest India from tomorrow onwards. It said, very heavy to extremely heavy rainfall is expected in Madhya Pradesh today. There is forecast for heavy rainfall in Bihar, Jharkhand, Odisha, Chhattisgarh, West Bengal, Sikkim, Arunachal Pradesh, Konkan, Goa, Madhya Maharashtra, Gujarat, Himachal Pradesh, Uttarakhand, Western Uttar Pradesh, Rajasthan, Kerala and Karnataka today. Fishermen have been advised not to venture over along and off Gujarat coast, Konkan coast, Andhra Pradesh coast, central Bay of Bengal and Andaman Sea today.

**<><><> ANUPAM/0659 HRS**

**BAIG: MS NP I 23.6.25**

**NSA CHINA FM TALKS**

National Security Adviser Ajit Doval met with Chinese Foreign Affairs Minister Wang Yi in Beijing today and emphasized the need to counter terrorism in all its forms and manifestations to maintain overall peace and stability in the region. In a statement, the External Affairs Ministry informed that during the meeting, both sides reviewed recent developments in India-China bilateral relations and underscored the need to promote the overall development of the India-China bilateral relations, including by fostering greater people to people ties. Views were also exchanged on other bilateral, regional and global issues of mutual interest. NSA Doval noted that he looked forward to meeting with Mr. Wang Yi in India at a mutually convenient date for the 24th round of the Special Representative Talks.

NSA Doval is visiting China to attend the 20th Meeting of the SCO Security Council Secretaries.

**<><>Suparna/2215 hrs**

**VISHNU MP-II 24.06.2025**

**TRUMP - IRAN ISREAL CEASEFIRE**

United States President Donald Trump has announced that Iran and Israel have agreed to a complete and total ceasefire, which will come into

effect in the coming hours. The announcement was made last night, shortly after an Iranian missile attack on a US airbase in Qatar. In a statement on Truth Social, Trump said that the ceasefire would begin once both countries have wound down and completed their ongoing final missions. According to the statement, the ceasefire would be implemented in stages. He added that Iran will initiate the ceasefire, followed by Israel on the 12th hour and, upon the 24th hour, an official end to the 12 day war will be saluted by the World. The statement also noted that during each side's ceasefire period, the opposing side is expected to remain peaceful and respectful.

**<><><> SUDHIR/NET/0442 HRS**

**VISHNU MP-II 24.06.2025**

**TEST CRICKET- IND - ENG**

In Test cricket, India have set a target of 371 runs before England in the first match of the Anderson-Tendulkar Trophy at Headingley, Leeds. Chasing the target, England were 21 without loss at stumps on Day 4, last night. They need 350 more runs on the final day, while India must take all 10 wickets to win the match, setting the stage for a thrilling finish.

Earlier, India were bowled out for 364 in their second innings, suffering a late collapse in the final session. The innings was highlighted by brilliant centuries from KL Rahul and Rishabh Pant. Rahul scored 137, while Pant made 118. For England, Josh Tongue and Brydon Carse took three wickets each. Pant also made history by becoming the first Asian wicketkeeper-batter to score two centuries in a single Test match, having also scored 134 in the first innings. In their first innings, England posted 465 in response to India’s 471 runs.

**<><><> NET/CB/0417 HRS**